కాణిపాకంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌కు శ్రీకారం

కాణిపాకం, జనవరి 18 ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌కు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంను దేవస్థానంలో నిర్వహించారు. బస్టాండు ఆవరణలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ సిబ్బందితో కలసి చీపురపట్టి పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే చెత్తా చెదారంను తొలగించారు. శానిటేషన్ ఏఈఓ ధనుంజయ, శానిటరీ ఇన్స్పెక్టర్ తిరుమల గిరిబాబు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుడు ఎన్టీఆర్

తిరుపతి, జనవరి 18ప్రభాతవార్త:
మాజీముఖ్యమంత్రి, దివంగత నేత ఎన్టీరామారావు మహనీయుడని టిడిపి నేతలు కొనియాడారు. వర్ధంతి సందర్భంగా శనివారం తిరుపతిలోని టౌన్‌క్లబ్ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నేతలు పాలాభిషేకం చేసి, పూజలు చేశారు. అనంతరం గాంధీరోడ్డులో పేదలకుఅన్నదానం చేశారు. టిడిపి బడుగు,బలహీన వర్గాలకు అందిస్తున్న పథకాలు ఎన్టీఆర్ ఆశయాలేననన్నారు.

కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియలో అపశృతి

- మహిళా అభ్యర్థి కాలికి ఫ్రాక్చర్
- 1,600 మీటర్ల పరుగు పందెంలో కాలు జారి కిందపడటంతో ఘటన
- గాయపడ్డ అభ్యర్థిని వైద్యం కోసం ఆసుపత్రి తరలించిన జిల్లా పోలీస్ రిక్రూట్‌మెంట్ ఇంఛార్జీ, సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న

చిత్తూరు, జనవరి 18 ప్రభాతవార్త:
జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో జరుగుతున్న కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియలో శనివారం అపశృతి చోటు చేసుకుంది. కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియలో శనివారం వాల్మీకిపురంకు చెందిన మహిళా అభ్యర్థి షకీలా(34) 1,600 మీటర్ల పరుగు పందెంలో కాలు జారి కింద పడటంతో ఆమె కుడికాలికి ఫ్రాక్చర్ అయ్యింది. పరుగు పందెంలో పాల్గొన్న ఓ మహిళా అభ్యర్థికి కాలు జారి ఫ్రాక్చర్ అయ్యిందని సమాచారం తెలిసిన వెంటనే జిల్లా పోలీస్ రిక్రూట్‌మెంట్ ఇన్‌ఛార్జీ, సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకుని పరిశీలించారు. మహిళా అభ్యర్థి షకీలా కుడికాలికి ఫ్రాక్చర్ అయ్యిందని అనుమానం రావడంతో జిల్లా పోలీస్ రిక్రూట్‌మెంట్ ఇన్‌ఛార్జీ, సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సిబ్బంది సహకారంతో కాలికి ఫ్రాక్చర్ అయిన షకీలాను వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు షకీలాకు వైద్యం చేశారు. జిల్లా పోలీస్ రిక్రూట్‌మెంట్ ఇన్‌ఛార్జీ వి.రత్న జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో జరిగిన కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియలో ఓ మహిళా అభ్యర్థి గాయపడిన విషయంను పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ రవిప్రకాష్ దృష్టికి తీసుకెళ్ళారు. చిత్తూరు ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం చేరిన షర్మిలాను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా పోలీస్ రిక్రూట్‌మెంట్ ఇన్‌ఛార్జీ, సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న కోరారు. ఈ మేరకు గాయపడిన షకీలా కుటుంబసభ్యులు మెరుగైన వైద్యం కోసం తమ కుమార్తెను మదనపల్లి తీసుకెళ్ళి చికిత్స చేస్తామని చెప్పడంతో ఈ మేరకు గాయపడిన షకీలాను ఒక వాహనంలో కుటుంబసభ్యులతో మదనపల్లికి తరలించారు. ప్రస్తుతం పోలీస్ కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియలో గాయపడిన షకీలా మదనపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభం

మంత్రి చేతులు మీదుగా ఎగ్జిబిషన్ స్టాల్ ఆవిష్కరణ

సూళ్ళూరుపేట, జనవరి 18 ప్రభాతవార్త
ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతులు మీదుగా శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా సూళ్ళూరుపేట పట్టణంలోని హోలీక్రాస్ జంక్షన్ నుంచి జూనియర్ కాలేజి మైదానం వరకు ఫ్లెమింగో ఫెస్టివల్ శోభాయాత్రను నిర్వహించారు. కళారూపాల విన్యాసాలు, డప్పు నృత్యాలు, కేరళ వాయిద్యాలు, టాల్‌మెన్ షో వంటి వినూత్న కార్యక్రమాలకు ఆద్యంతం శోభాయాత్ర కొనసాగింది. అనంతరం స్థానిక కళాశాల మైదానంలోని ఫ్లెమింగో ఫెస్టివల్‌కు వేదిక కానున్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను మంత్రి ప్రారంభించారు. ఫ్లెమింగో ఫెస్టివల్ బెలూన్ ఎగురవేసి పండుగకు శ్రీకారంచుట్టారు. పశు సంవర్ధకశాఖ, ఉద్యానవన, డిఆర్‌డిఎ, ఆప్కో, శ్రీసిటీ, షార్, వన్యప్రాణి విభాగం, ఐసిడిఎస్ ప్రాజెక్టు, వ్యవసాయశాఖ ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రి సందర్శించి వాటిని ఆవిష్కరించారు. అనంతరం అడ్వంచర్ ఆక్టివిటీస్‌లో భాగంగా నిర్వహించిన డ్రోన్ వినియోగం, దాని విన్యాసాలను మంత్రి ప్రారంభించారు. స్టాల్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మంత్రి సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, టూరిజం ఆర్‌డి రమణప్రసాద్, డిఎఫ్ఓ హారిక, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి, పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, మాజీమంత్రి పరసా రత్నం, ఆర్డీఓ కిరణ్మయి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఫ్లెమింగో ఫెస్టివల్‌లో భాగంగా సూళ్ళూరుపేటలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్థానిక కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సత్య మాస్టర్ ఈవెంట్స్ వారిచే ప్రత్యేకంగా తీసుకొచ్చిన కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కూచిపూడి నృత్యాలు, భరతనాట్యం, పాటకచ్చేరితో పాటు ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శివారెడ్డి మిమిక్రీ అలరించింది.

పక్కాగా పోలీసు కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియ

- అత్యధికంగా 750 మంది అభ్యర్థులు హాజరు

చిత్తూరు, జనవరి 18 ప్రభాతవార్త:
జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో ప్రస్తుతం జరుగుతున్న పోలీస్ పురుష, మహిళా కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియ పక్కాగా నిర్వహిస్తున్నారు. 9వ రోజైన శనివారం పురుష, మహిళా పోలీసు కానిస్టేబుళ్ళ ఎంపిక ప్రక్రియలో అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు, సామర్థ్య పరీక్షలను పక్కాగా నిర్వహించారు. జిల్లా పోలీసు కానిస్టేబుళ్ళ రిక్రూట్‌మెంట్ ఇన్‌ఛార్జీ, అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.రత్న పర్యవేక్షణలో శనివారం అత్యధికంగా కానిస్టేబుళ్ళ ఎంపిక పరీక్షలకు 750 పురుష, మహిళా అభ్యర్థులు హాజరయ్యారు. ఫిజికల్ మెజర్‌మెంట్‌లో భాగంగా పురుష అభ్యర్థులకు ఛాతీ, ఎత్తు, మహిళా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలిచారు. అనంతరం అభ్యర్థులకు ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు నిర్వహించారు. అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలన నుండి బయోమెట్రిక్ అథెంటికేషన్, ఫిజికల్ మెజర్‌మెంట్ పరీక్షలు, ఆర్ఎఫ్ఐడి ట్యాగుల పంపిణీ, ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు(1,600 మీటర్లు, 100 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్) తదితరాలను పకడ్బందీగా నిర్వహించారు.

అందరి సహకారంతోనే
స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ సాధ్యం

ప్రభుత్వ విప్ థామస్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

గంగాధర నెల్లూరు జనవరి 18ప్రభాతవార్త:
తెలుగు ప్రజల సహకారంతోనే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ సాధ్యమని ప్రభుత్వ విప్ థామస్ జిల్లా కలెక్టర్ సువిత్ కుమార్ అన్నారు. జనవరి మూడవ శనివారం నియోజకవర్గ కేంద్రమైన గంగాధర నెల్లూరు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఈ పథకాన్ని అధికారులు ప్రతిజ్ఞతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామస్థాయిలోని సచివాలయాలు ఆరోగ్య కేంద్రాలు మండల స్థాయిలో మీ ప్రభుత్వ కార్యాదయాలు స్వచ్ఛత పాటించాలని అలాగే ప్రజలు ఇంటి పరిసరాలు వ్యాపార కార్యాలయాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని పిలుపునిచ్చారు. అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ మిసి కార్పొరేషన్ ఈడి శ్రీదేవితహసిల్దార్ చంద్రశేఖర్ ఎంపిడిఓ హరినాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. అక్కడక్కడ పందుల పెంపకంతో జీవనం సాగిస్తున్న వంశరాజ్ పిచ్చికుట్ల 10 కుటుంబాలకు కలెక్టర్ ఎమ్మెల్యేల చేతుల మీదుగా శనివారం ఇళ్ల పట్టాలను అందించారు.

చిత్తూరు పార్లమెంటు స్థానంకు 2వ ర్యాంకు

- సిఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమ జాబితా విడుదల

2వ ర్యాంకులో నిలిపిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.

చిత్తూరు, జనవరి 18 ప్రభాతవార్త:
చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలులో దూసుకెళుతున్నది. రాష్ట్రంలోని 25 పార్లమెంటు స్థానాలకు సంబంధించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సిఎం నారా చంద్రబాబునాయుడు శనివారం ర్యాంకులు ప్రకటించారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు పార్లమెంటు స్థానం సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన ర్యాంకుల్లో 2వ స్థానంలో నిలిచింది. ఈ విషయంపై ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రోత్సాహంతోనే తాను చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానన్నారు. పల్లె ప్రాంతాల అభివృద్ధి కోసం 5 కోట్ల రూపాయల పైచిలుకు ఎంపీ నిధులను కేటాయించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం కొన్ని పనులు పూర్తి కాగా మరికొన్ని పనులు నిర్మాణ దశలో వున్నాయన్నారు. అలాగే పాకాల రైల్వే డిపో ఏర్పాటుతో చిత్తూరు పార్లమెంటు రూపురేఖలు మారనున్నాయన్నారు. అలాగే ఎంఎస్ఎంఇల ద్వారా యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేస్తానని, మామిడి రైతుల సంక్షేమం వైపు దృష్టి కేంద్రీకరించడం జరిగిందని, చిత్తూరు మ్యాంగో బోర్డు ఏర్పాటుకు సిద్ధమవుతున్నామన్నారు. అలాగే చిత్తూరు పార్లమెంటు పరిధిలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయన్నాయని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు.

సహజత్వం కోల్పోయిన శిలాసంపద పార్కు

-బాగుచేయకుంటే శిథిలావస్థతో నిర్వీర్యం

ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:
భక్తిభావం ఉట్టిపడే శేషాచలంకొండల్లోని తిరుమలలో ప్రతి రాయి, చెట్టు ఒక ప్రత్యేకత సంతరించుకుంటుంది. అంతటి మహిమాన్వితం ఉన్న కొండపై సహజత్వంగా ఉన్న శిలాసంపద పార్కు ఆదరణలేక నిర్వీర్యమైపోయింది. శిథిలావస్థకు చేరుకున్న ఈ పార్కులో యాత్రికులను ఆహ్లాదంగా ,చరిత్ర తెలియజేసేవిధంగా ఏర్పాటుచేసిన పురాతన శిల్పసౌందర్యం కూడా కనుమరుగైపోతోంది. తిరుమలలో రాక్‌పార్కును బాగుచేయడంపై ప్రస్తుత టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు. తిరుమలకొండపై శిలాతోరణం ప్రాంతంలో రాక్‌పార్కు ప్రసిద్ధి. ఇక్కడ భక్తులు సేదదీరేలా, ఆహ్లాదంకోసం సహజశిలలతోఉండే పార్కును 2000 సంవత్సరంలో అప్పటి టిటిడి ఈఓ ఐవి సుబ్బారావు, ఉద్యానవనఅధికారులు ప్రారంభించారు. ఇందులో ఎన్నోరకాల సహజశిలలు అమర్చి అందంగా తీర్చిదిద్దారు. గత కొంతకాలంగా ఈ పార్కు నిరాదరణకు గురవడంతో శిథిలావస్థలకు చేరుకుంటోంది. అక్కడ ఉన్న సహజశిలలకు పేర్లు తెలిసేలా బోర్డులు కూడా ఏర్పాటుచేస్తే మంచిదని భక్తులు కోరుతున్నారు. కోట్లరూపాయలు దాతల సహకారంతో మ్యూజియంను ఆధునీకరిస్తున్న టిటిడి అధికారులు రాక్‌పార్కులో సహజశిలసంపదను కాపాడాలని ధర్మసంస్థాపన పరిషత్ ప్రధాన కార్యదర్శి తూపల్లి నందకిశోర్ విజ్ఞప్తి చేస్తున్నారు.

పరిశుభ్ర జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు

పాలసముద్రం, జనవరి 18 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లాను పరిశుభ్ర జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అధికారులు, ఉద్యోగులు కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌నాయక్ అన్నారు. పాలసముద్రం ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభఉత్వం ఇకపై ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, దాని పరిసర ప్రాంతాలను అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పరిశుభ్రంగా వుంచుకోవడానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ నాయక్ ఎంపిడిఓ కార్యాలయ ఆవరణ, రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌సి షణ్ముగరామ్, ఎంపిడిఓ మహేష్‌రెడ్డి, జడ్పీటిసీ అన్బుగలన్, ఎపిఓ మార్గరేట్, ఇఓఆర్డీ రమేష్‌బాబు, సర్పంచ్‌లు అయ్యప్పన్, గాలిమహేష్, ఎంపిటిసి గోవిందరాజులు, ఉపాధి సిబ్బంది,సంఘమిత్రలు పాల్గొన్నారు.

వేదిక్ వర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా తారకరామ కుమారశర్మ

తిరుపతి విద్య జనవరి 18 ప్రభాత వార్త
వేద విశ్వవిద్యాలయ నూతన రిజిస్ట్రార్‌గా కృష్ణయజుర్వేద విభాగం సీనియర్ ప్రొఫెసర్ తారకరామ కుమారశర్మ నియమితులయ్యారు. ఈ మేరకు వీసీ రాణి సదాశివమూర్తి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం కుమార్ శర్మ మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. గతంలో రిజిస్ట్రార్గా ఉన్న రాధాగోవింద త్రిపాఠి డిప్యుటేషన్ కాలపరమితి ముగియడంతో మాతృ సంస్థ జాతీయ సంస్కృత వర్సిటీకి వెళ్లారు. వేదిక్ వర్సిటీ అభివృద్ధికోసం త్రిపాఠి ఎనలేని కృషి చేశారని వీసీ,వర్సిటీ అధ్యాపకులు కొనియాడారు.

తనిఖీల్లో నిర్లక్ష్యం వద్దు

-నిశితంగా పరిశీలించి అనుమతించండి
-అలిపిరిలో ఇన్‌ఛార్జి సివిఎస్‌ఓ చందోలు

తిరుమల, జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:

యాత్రికుల రాకతో, లగేజీలు, వాహనాలతో రద్దీగా ఉండే అలిపిరి తనిఖీ కేంద్రంలో నిర్లక్ష్యంగా ఉండోద్దని, ప్రతి వస్తువు ను నిశితంగా పరిశీలించాలని టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్‌ఓ విఎన్ మణికంఠచందోలు ఆదేశించారు. అలిపిరి తనిఖీకేంద్రంలో సిబ్బంది విధుల నిర్వహ ణలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. భక్తులకు నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అవగాహన కల్పించాలని, వారిలో చైతన్యం కలిగించాలన్నారు. శనివారం అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రత, సిబ్బంది పనితీరుపై తనిఖీ చేశారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట
రైతు కుటుంబం ఆందోళన

శాంతిపురం, జనవరి 18 ప్రభాతవార్త
తమ భూమిని కొంతమంది ఇతర వ్యక్తులు వారి పేరిట పట్టాలు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని తమకు అధికారులు న్యాయం చేయాలని పేర్కొ ంటూ ఓ రైతు కుటుంబం పెట్రోల్ బాటిల్‌తో సహా తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించిన సంఘటన శనివారం శాంతిపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని నాయనపల్లికి చెందిన నారాయణప్ప, లక్ష్మమ్మల కుమారుడు లక్ష్మీపతి.ఇతనికి అతని తల్లిదండ్రుల ద్వారా సొన్నేగానిపల్లి వద్ద సుమారు నలభై సెంట్ల భూమి సంక్రమించింది. ఈభూమి విలువ ప్రస్తుతం కోట్ల రూపాయల విలువ చేస్తోంది. అయితే ఈ భూములపై కన్నేసిన కొంతమంది లక్ష్మీపతి తల్లి తమకు 2019లోనే ఆ భూమిని విక్రయించేసిందని పేర్కొంటూ తమకు ఆ భూమిపై ఎలాంటి హక్కు లేదని పేర్కొంటున్నారన్నారు. రెవెన్యూ అధికారులను సంప్రదించగా అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ ఇతరుల పేరిట పట్టాలు ఇచ్చేందుకు శుక్రవారం ఆన్‌లైన్‌లో మార్చే యత్నాలు చేపట్టారని పేర్కొన్నాడు. తమ భూమిని ఇతరులు కాజేయాలని చూస్తున్నారని అధికారులు తమకు న్యాయం చేయాలని లేకుంటే తమ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటామని పేర్కొన్నాడు. ఈ విషయంగా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈవిషయంగా డిటి కౌలేష్‌ను వివరణ కోరగా ప్రస్తుతం ఆ భూమికి సంబంధించిన రికార్డులు హోల్డ్‌లో పెట్టినట్లు తెలిపారు.

శాంతిపురంలో స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమం

శాంతిపురం, జనవరి 18 ప్రభాతవార్త మండల కేంద్రమైన శాంతిపురంలో స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు, నేతలు ర్యాలీ నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సిఎం చంద్రబాబునాయుడు ఆశయం మేరకు ఈకార్యక్రమాన్ని ప్రతినెలా మూడో శనివారం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎవి జయరాం, మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు, నేతలు ఉదయ్, జనార్ధనరెడ్డి, ఎల్.జయరాంరెడ్డి, రమేష్, కోదండప్ప, గోపాల్, మురుగన్, శివశంకర్, రాధాకృష్ణ, కార్యదర్శి అశ్వత్ నారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా అధికారులు పనిచేయాలి

వి.కోట, జనవరి 18 ప్రభాతవార్త ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సూచించారు. శనివారం స్థానిక మండల కార్యాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు సమర్థవంతంగా ఎదుర్కొనాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల రైతుల బోర్లు టైఅప్ చేయాలన్నారు. రైతులకు విద్యుత ట్రాన్స్‌ఫార్మర్లను సకాలంలో అందించాలన్నారు. ఉపాధిహామీలో చేపడుతున్న గోకులం షెడ్లు, సిసి రోడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో రైతులు, ప్రజలనుంచి వచ్చిన అర్జీలపై రెవెన్యూ యంత్రాంగం స్పందించి భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాల్లో తప్పక లబ్ది కలిగించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్హులకు ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులను ప్రభుత్వం తప్పక మంజూరు చేస్తుందన్నారు. అంతకుముందు డ్వాక్రా మహిళా సంఘాలకు 12.62కోట్ల చెక్కును ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎఎంసి ఛైర్మన్ రామచంద్రనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, తహశీల్దార్ పార్వతి, ఎంపిడిఒ ఈశ్వరన్, డిఇ స్టాలిన్, ఎపిఒ గౌరిశంకర్, సిడిపిఒ అరుణశ్రీ, నేతలు ఈశ్వర్, సోమశేఖర్, బాబు, ఉదయ్, విజయ్, శివ, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర పారా వాలీబాల్‌కు రూ.లక్ష విరాళం

పుంగనూరు రూరల్, జనవరి 18 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారా వాలీబాల్ అసోసియేషన్‌కు పుంగనూరు జనసేన నాయకులు వి ఎస్ ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత కోలా సోమశేఖర్ లక్ష రూపాయల విరాళం అందజేశారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ శివ దత్తును కలిసి శనివారం విజయవాడలో విరాళం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పారా వాలీబాల్ క్రీడలకు తన వంతు సహాయం చేస్తామన్నారు. అనంతరం సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ శివ దత్తు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పారా వాలీబాల్ క్రీడలను గుర్తించి లక్ష రూపాయలు విరాళంగా అందజేసిన సోమశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పగడాల రమణ, రాయల్ కుమార్, చక్కెర శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరుపై జనసేన ప్రత్యేక దృష్టి

పుంగనూరు, జనవరి 18, ప్రభాతవార్త పుంగనూరు నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి నిలిపేందుకు జనసేన కార్యచరణ ప్రారంభిస్తుందని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి జనసేన పిఎసి ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్ తెలియజేశారని పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల రమణ తెలిపారు. విజయవాడలో సచివాలయం ఛాంబర్ లో శనివారం సాయంత్రం నాదెండ్ల మనోహర్‌ను చిత్తూరు జిల్లా కార్యదర్శి పగడాల రమణ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ పరిస్థితులను వివరించారు. అలాగే పుంగనూరు నియోజకవర్గంలో జానసేనకు రావాల్సిన నామినేటెడ్ పోస్టుల గురించి అలాగే పార్టీ తరుపున పుంగనూరులో చేసే కార్యక్రమాల గురించి, పార్టీ పరిస్థితుల గురించి మంత్రికి వివరించినట్లు రమణ తెలిపారు. వ్యాపారవేత్త కోలా సోమశేఖర్, యూరోప్ జనసేన కోర్ టీమ్ మెంబర్ రాయల్ కుమార్, శివకుమార్ పాల్గొన్నారు.

పక్కాగా లెప్రసీ సర్వే

పాలసముద్రం, జనవరి 18 ప్రభాతవార్త: పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు లెప్రసీ సర్వేను పక్కాగా చేపట్టి పూర్తి చేయాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్‌కృష్ణ అన్నారు. పాలసముద్రంలో ఎల్‌సిడిసి సర్వేపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి పిహెచ్‌సి డాక్టర్ మోహన్‌కృష్ణ, సిహెచ్ఓ జ్ఞానశేఖర్‌ల ఆధ్వర్యంలో శనివారం ఆశా కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్‌కృష్ణ మాట్లాడుతూ లెప్రసీని ప్రాథమికంగా గుర్తిస్తే సులభంగా నివారించడానికి అవకాశం వుంటుందన్నారు. ఈ సర్వేను పక్కాగా నిర్వహించడం ద్వారా ప్రాథమికంగా లెప్రసీ ఎవరికి వుందనే విషయం తెలుసుకుని మందుల ద్వారా నివారించడానికి అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మురళీ, ఎంఎల్‌హెచ్‌సిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రసా భాసగా సాగిన సర్వసభ్య సమావేశం

పూతలపట్టు, జనవరి 18, ప్రభాతవార్త అభివృద్ధి పనుల సమస్యలపై రసభాసగా జరిగింది మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనంలో శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ కుమారి అధ్యక్షతను సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో నాగరాజు నిర్వహించారు. వైసీపీ జడ్పిటిసి సభ్యులు దేవిక మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలకు ప్రజా ప్రతినిధులు అధికారులు సహకారంతో అభివృద్ధి వీలౌతుందన్నారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని తెలిపారు. అలాగే అంగనవాడిలో ప్రభుత్వం ఇచ్చిన పాలు గుడ్లు గోధుమపిండి మిగతా వస్తువులు అన్ని పిల్లలకి ఇస్తున్నారా లేదా ప్రశ్నించారు ప్రజా ప్రతినిధులు ను చులకన భావంతో చూడటం తగదని తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. వేనూతనపల్లి వైసీపీ సర్పంచ్ ప్రవీణ్ సభలో మాట్లాడుతూ విద్యుత్ సమస్య నీళ్ల సమస్య డ్రైనేజ్ కాలవలు గురించి అధికారుల తో ఆవేదన వ్యక్తం చేశారు. తలపలపల్లి సర్పంచి సుధారాణి తిమ్మిరెడ్డి పల్లి సర్పంచి చిట్టెమ్మ మాకు చెక్ డాములు పనులు కావాలని ప్రబోధించి పెట్టాలని తెలిపారు ఈ సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు తాసిల్దార్ గుర్రప్ప పూతలపట్టు పీహెచ్సీ హాస్పిటల్ డాక్టర్లు ప్రియాంక ప్రవీణ వ్యవసాయ శాఖ మధురవాణి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శాఖ సంధ్యారాణి విద్యాశాఖ ఆర్టీసీ ఏటీఎం ఆర్ఎంబి అధికారులు వీఆర్వోలు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

మెళకువలతో డ్రైవింగ్ చేయండి
-శిక్షణపొందిన డ్రైవర్లకు సర్టిఫికెట్లు ప్రదానం

తిరుపతి(రవాణ), జనవరి 18ప్రభాతవార్త:

అలిపిరి ఆర్టీసి డిపో డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణపొందిన డ్రైవర్లు మెళకువలతో బస్సులు నడపాలని డిపిటిఓ జి.నరసింహులు కోరారు. 30వ డ్రైవర్ల శిక్షణ పూర్తిచేసుకున్న వారికి శనివారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. డ్రైవర్ వృత్తి చాలా బాధ్యత కలిగిందని, ప్రతి ఒక్కరూ సంయమనంతో, మెళకువలతో బస్సులు నడిపి సురక్షిత ప్రయాణానినికి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తిచేసుకుని ప్రతిభ కనబరిచిన డ్రైవర్లకు అలిపిరి డిపో మేనేజర్ హరిబాబు, ఎఇ మెకానికిల్ ప్రభాకర్ తో కలసి డిపిటిఓ నరసింహులు సర్టిపికెట్లను అందజేశారు.

వరసిద్ధుని సేవలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం, జనవరి 18 ప్రభాతవార్త: కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజి.ఉమ కుటుంబ సమేతంగా శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వెంట టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజినాయుడు, ఐరాల తహశీల్దార్ మహేష్‌కుమార్, స్థానిక ఎస్సై ధరణీదర, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

యుగపురుషుడు రామారావు

వెదురుకుప్పం, జనవరి 17 ప్రభాతవార్త : స్వర్గీయ నందమూరి తారాక రామారావు యుగపురుషుడని మాజీ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యదర్శి మోహన్ మురళి కొనియాడారు. మండల కేంద్రంలోని కూడలిలో ఎన్‌టిఆర్ చిత్ర పటం ఏర్పాటు చేసి పూలమాలవేసి 29వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లోకనాథ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి మునిచంద్రా రెడ్డి, నాయకులు నరసింహ యాదవ్, దేవరాజుల నాయుడు, బియం.రవి, శ్రీనాథ రెడ్డి, వెంకటేష్, వరప్రసాద్, మొగిలయ్య, భాస్కర్ రెడ్డి, శ్రీనివాసలు రెడ్డి, నాథముని రెడ్డి, తులసిరామ్ యాదవ్, రజినీకాంత్ కుమార్, మనోహర్ నాయుడు, బాలాజీ నాయుడు, రాజగోపాల్, లోకనాథ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ధర్మా రెడ్డి, చిన్నబ్బ, మేఘనాథ రెడ్డి, రాజా రెడ్డి, వెంకట్రామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పచ్చికాపల్లంలో: మండలంలోని పచ్చికాపల్లంలో స్వర్గీయ నందమూరి తారకమారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటంకు పూలమాల వేసి రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి మునిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి కోనేరు చెంగలరాయ రెడ్డి, బూత్ కన్వీనర్ రాజశేఖర్ వర్మ, జయరామ రెడ్డి, ధర్మా రెడ్డి, గురవయ్య, గురుమూర్తి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, వెంక ట్రాది, మురళి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుజాతి మరువలేని మహనీయుడు ఎన్టీఆర్

కుప్పం, జనవరి 18 ప్రభాతవార్త తెలుగుజాతి మరువలేని మహనీయుడు దివంగత సిఎం ఎన్టీఆర్ అని ఎపిఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లు అనే సూక్తితో ఎన్టీఆర్ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. చలనచిత్ర నటుడిగా ప్రస్థానం ఆరంభించి టిడిపి స్థాపించి అనతికాలంలోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థానిక అన్న క్యాంటీన్ వద్ద సైతం ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమాల్లో రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, మాజీ ఎంపిపిలు సాంబశివం, డా॥ వెంకటేష్, కార్పోరేషన్ డైరెక్టర్లు రాజగోపాల్, వేణుగోపాల్, నేతలు సత్యేంద్రశేఖర్, లక్ష్మీపురం రవి, ఆర్ఆర్ రవి, జయదీప్, మంజు, సముద్రాల సుబ్రమణ్యం (మణిస్వామి) వెంకటప్ప, ఉమాపతి, సుబ్బు, రమేష్, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్, ఎం ఆర్ సురేష్, ఐటిడిపినరేష్, మహిళానేతలుఅనసూయ, భాగ్యలక్ష్మి త్రిలోక్, తిరుమగళ్, వాటర్ గిరి పాల్గొన్నారు.

వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి.. ఘన నివాళులు

కుప్పం, జనవరి 18 ప్రభాతవార్త దివంగత సిఎం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని కుప్పం మండలంలోని అన్ని గ్రామాల్లో తెదేపా నేతలు నిర్వహించారు. మల్లానూరు, కొత్తపల్లి, కెడిపల్లి, కొటాలూరు, ఉర్ల ఓబనపల్లి, మటార్ల పల్లి, కంగుంది, గరిగచీనేపల్లి, చెక్కునత్తం, టి.సదుమూరు అడవిబూదుగూరు, వానగుట్టపల్లి తదితర పంచాయతీ గ్రామాల్లో దివంగత ఎన్టీఆర్ చిత్రపటాలకు పూజలు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ఎన్టీఆర్ చేసిన సేవలను వివరించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ రాజేంద్రన్, నేతలు రామచంద్ర, సంజీవరాజులునాయుడు, కృష్ణమూర్తి, చెక్కునత్తం మణి, మోహన్, విభూషణ్, బగ్గిడి వెంకటేష్, ఐటిడిపి ఉపాధ్యక్షుడు బాలాజీ, చిట్టిబాబు, శ్రీనివాసులు, సంపత్, షరీఫ్, శ్రీనివాసులు, ఆర్ముగం, డీలర్ వెంకటేష్, కనకరాజ్, మునిరత్నం ఆచారి తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం : శాంతిపురంలో దివంగత సిఎం ఎన్టీఆర్ వర్ధంతిని దేశం నేతలు నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేసి నివాళులు అర్పించారు. వక్తలు మాట్లాడుతూ ప్రజల్లో రాజకీయ చైతన్యం తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథ నాయుడు, నేతలు జనార్ధనరెడ్డి, ఉదయ్, ఎల్.జయరాంరెడ్డి, మణి, చలపతి, రమేష్, గోపాల్, రాజా రెడ్డి, రాజు, నాగరాజు, సుగుణమ్మ, గోవిందరాజులు, చంద్రకళ, శ్యామల, రూప, సరిత, పౌలారాణి పాల్గొన్నారు.

కుప్పం సమీప స్టేషన్లలో స్టాపింగ్‌కై ఉన్నతాధికారులకు వినతి

కుప్పం, జనవరి 18 ప్రభాతవార్త అమృత్ భారత్ పథకంలో ఎంపికైన కుప్పం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనుల్లో భాగంగా ఈనెల 21వతేది నుంచి ఫిబ్రవరి 8వరకు కుప్పం మీదుగా వెళ్లే రైళ్లకు స్టాపింగ్ లేకపోవడం, పలు రైళ్లను రద్దు చేసిన నేపథ్యంలో సమీపంలోని గుడుపల్లె, మల్లానూరు స్టేషన్లలో స్టాపింగ్ ఇవ్వాలని కోరుతూ రైల్వే ఉన్నతాధికారులకు సాయిమాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డిఎన్ జగదీష్‌బాబు కూటమినేతల తరపున వినతిపత్రం అందించారు. దక్షిణ పశ్చిమ రైల్వే ఎడిఎం పరీక్షిత్ మోహన్‌పూరియా, సీనియర్ ఆర్డీఎం కృష్ణారెడ్డి, ఇతర ఉన్నతాధికారులను ఆయన కలిశారు. కుప్పంలో రైళ్ల నిలుపుదలలేకపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడతారన్నారు. దీనిపై స్పందించిన ఉన్నతాధికారులు రెండు రోజుల్లో ఉన్న అవకాశాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజు, విజయ్‌కుమార్, షాకిబ్, మురుగన్, అశోక్ పాల్గొన్నారు.

తెలుగుజాతి కీర్తి కిరీటం ఎన్టీఆర్

గుడిపాల, జనవరి 18 ప్రభాతవార్త: తెలుగు జాతి ప్రజల కీర్తి కిరీటం తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ సిఎం స్వర్గీయ నందమూరి తారకరామారావు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యానాయుడు, ఎమ్మెల్యే తండ్రి గురజాల చెన్నకేశవులునాయుడులు అన్నారు. 29వ ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు బాలాజీ నాయుడు, తుమ్మల సాంబశివనాయుడు, గోపి, రాజా, చల్లా, హైజాక్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఘనంగా ఎన్టీఆర్ 29 వ వర్ధంతి

పూతలపట్టు, జనవరి 18, ప్రభాతవార్త ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా పూతలపట్టు మండలంలో ఎగవ పాలకూర, పూతలపట్టు గ్రామాల నందు ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు గజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూతలపట్టులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి బాబురావు చంద్రమోళి, దొరబాబు చౌదరి, పాలకూర గురు స్వామి, నేతాజీ, ఏకాంబరం, నాగిరెడ్డిపల్లి, హరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

పుంగనూరు రూరల్, జనవరి 18, ప్రభాతవార్త తెలుగు భాష కీర్తిని దిగంతాలకు వ్యాప్తి చేసి, తెలుగు తెరపై సాక్షాత్ భగవద్రూపాన్ని సాక్షాత్కరింపజేసిన మహనీయుడు నందమూరి తారక రామారావుకు భారత రత్న అవార్డు ప్రకటించాలని రాష్ట్ర బహుజన సంఘం నాయకుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పట్టణంలో నందమూరి 29వ వర్ధంతి కార్యక్రమాన్ని సంఘాల నాయకులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎస్సీ బీసీ సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, గంపల గంగరాజు, కృష్ణమూర్తి, ప్రతిభా భారతి, బాలసుబ్ర హ్మణ్యం, చిట్టెమ్మ, చైత్ర, షబానా, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జీవితం సందేశం

చౌడేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త ఎన్టీఆర్ జీవితం భావి తరాలకు సందేశం లాంటిదని తేదేపా నాయకులన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండులో ఆయన చిత్రపటాన్నుంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. తేదేపా సీనియర్ నాయకులు శ్రీధర్‌రాజు(గిరి), ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, నారాయణ రాజు, మాజీ సర్పంచు వెంకట్రమణ, బోయకొండ సుబ్బు, పవన్, ఎస్ఎమ్‌డిగనీ, మునివెంకటప్ప, బీర్జేపల్లిరెడ్డి, సోము మండలంలోని తేదేపా నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి

చౌడేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త మహిళలు చైతన్యవంతులైనప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎంపిడిఓ లీలామాధవి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం సముదాయంలో మహిళా గ్రామసభను నిర్వహించారు. మహిళలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామాజిక సమస్యల సాధనకు గ్రామ సభను నిర్వహించినట్లు వివరించారు. సమాజంలోమహిళలపాత్ర, నిర్వర్తించాల్సినపద్ధతులనువివరించారు. అనంతరంస్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ ర్యాలీని నిర్వహించారు. ఇఓఆర్డీ కృష్ణవేణి, సర్పంచు భరత్‌వరుణ్, తేదేపా నాయ కులు ఆవుల రామచంద్రయ్య, కార్తీక్, సాగర్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి మహేష్, మహిళలు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన ఎంఎంనాడు నాయకులు

చౌడేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త ఎస్ఐ నాగేశ్వరరావును మాలమహానాడు నాయకులు సన్మానించారు. స్థానిక పోలీస్టేషన్‌లో ఆయన్ను దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు. మాలమహనాడు జిల్లా నాయకులు యనమలా చంద్రన్న, గుండా మనోహర్, మల్లెల మోహన్, శివకుమార్, మండల నాయకులు కొత్తపల్లి మణి, మణి, శ్రీరాములు, రెడ్డిప్రసాద్, కూరపర్తి ఈశ్వర్, వాటర్‌వాష్‌మణి, ఆంజి తదితరులు పాల్గొన్నారు

నేడు వైదేహి, వారాహి ఉచిత వైద్య శిబిరం

పుంగనూరు, జనవరి 18, ప్రభాతవార్త వారాహి గ్రూప్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పట్టణంలో ఉచిత వైద్య శిబిరము ఏర్పాటు చేసినట్లు సంస్థ వ్యవస్థాపక చైర్మన్ పూల హేమంత్ తెలిపారు. పట్టణంలోని లినార్డ్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి ప్రజలందరికీ వైట్ ఫీల్డ్, బెంగళూరు వారి సహకారముతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్, గుండె, కిడ్నీ, డయాలెసిస్, బి.పి. షుగర్, ప్లాస్టిక్ సర్జరీ, యురాలజీ మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం వైద్యనిపుణుల నిర్ధారణ పరీక్షలు చేపడతామన్నారు. ఎంపికైన వారికి ఎన్.టి.ఆర్. వైద్యసేవ ద్వారా ఉచిత శస్త్రచికిత్సలు చేయబడుతాయన్నారు. వివరాలకు 6305761131 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

కాణిపాకంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

కాణిపాకం, జనవరి 18 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతిని కాణిపాకంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అగరంపల్లె కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని వుంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వడ్లపాటి గిరిధర్‌బాబు, కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, మండల నాయకులు మధుసూధన్‌నాయుడు, శేషాద్రినాయుడు, ఎం.లత, పూర్ణచంద్రరావు, జయచంద్ర, బాబునాయుడు, చౌదరి దేవాజీ, ఎన్టీఆర్ అభిమానుల సంఘం నాయకులు భూమా బాలకృష్ణలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తవణంపల్లెలో...

తవణంపల్లె, జనవరి 18 ప్రభాతవార్త:

ఎన్టీఆర్ వర్ధంతిని మండల కేంద్రం తవణంపల్లెలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటాన్ని వుంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటీసీలు వెంకటేష్ చౌదరి, కోదండయ్య, మండల అధ్యక్షుడు గాలి దిలీప్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి జొన్నగురకల మధుకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి సునీల్‌కుమార్ చౌదరి, నాయకులు శరవణకుమార్, రవిచంద్రారెడ్డి, జెట్టిపల్లె శ్రీనివాసులు, అమరేంద్రనాయుడు, వినాయకం, పట్నం గోపీయాదవ్, చిట్టెమ్మ, అరగొండ రఘు, గాంధీ, మునీంద్ర, వెంకటస్వామిలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్

చంద్రగిరి, జనవరి 18 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించతలపెట్టినట్లు చంద్రగిరి ఎంపిడిఓ (ఎఫ్ఎసి) శేఖర్ తెలిపారు. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ పరిసరాలను అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో కలసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజలతో పాటు అధికారులు, సిబ్బంది పాల్గొనాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీవరం లలితకుమారి, ఈఓ మహేశ్వరయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రవికుమార్, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆదర్శపురుషుడు

రామచంద్రాపురం, జనవరి 18 ప్రభాతవార్త: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆదర్శ

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

పుత్తూరు, జనవరి 18 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీరామారావు 29వ వర్ధంతిని పట్టణంలో కార్వేటినగరం రోడ్డు కూడలిలో టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ గంజి మాధవయ్య, పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు, రూరల్‌మండలమాజీ అధ్యక్షుడు కరుణ యాదవ్, పార్టీ నాయకులు జి.బాబు, ఆది మందడి పాల్గొన్నారు. **ఎంబి రోడ్డులో** ఎంబిరోడ్డులోని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరమేశ్వరమంగళం ఎంపిటిసి శ్రీజ బాలాజీనాయుడు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని నలువైపుల వ్యాప్తి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి జి.ధనపాల్, నాయకులు దాసరి విజయ్‌చౌదరి, కుమార్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, దాసరి అజయ్ చౌదరి, రవి యాదవ్, పాండురంగయ్య, చంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కేవీబీ పురంలో ఎన్‌టీఆర్ వర్ధంతి

కేవీబీ పురం, జనవరి 18 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కేవీబీ పురంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ వర్ధంతి వేడుకలను టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మద్దిశెట్టి సామేలుకు పలువురు ఘన సన్మానం

తిరుపతి, జనవరి 18 ప్రభాతవార్త : బీజేపీ జాతీ అధ్యక్షులు జేపీ నడ్డా ఆదేశాల మేరకు బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మద్దిశెట్టి సామేలు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన శనివారు ధృవీకరణ పత్రాన్ని జాతీయ అధ్యక్షులు అర్నాబ్ చటర్జీ చేతులు మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఏపీకి చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ ధనాసి ఉషారాణి మద్దిశెట్టి సామేలును శాలువ, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈమెతో పాటు మద్దిశెట్టి సావేలును జాతీయ ఛైర్మన్ బిశ్వప్రియ రాయ్ చౌదరి, విశ్వహిందు మహా సంఘ్ ఏపీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యు.వి రత్నం ఆయనను గజమాలతో సత్కరించి అభినందించారు

మహిళా వర్సిటీలో ఎన్టీఆర్ కు ఘన నివాళి

తిరుపతి విద్య, జనవరి 18 ప్రభాత వార్త: మహిళా వర్సిటీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం వర్సిటీలోని ఆయన విగ్రహానికి వీసీ ఉమ,రిజిస్ట్రార్ రజని పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భం గా వీసీ మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రత్యేక వర్సిటీని తిరుపతిలో ఏర్పాటు చేసి మహనీ యుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,వర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

హమ్మయ్య.... ఎట్టకేలకు పరీక్షల షెడ్యూల్ విడుదల

తిరుపతి విద్య, జనవరి 18 ప్రభాత వార్త ఎస్వీయూ దూర విద్యా విభాగం యూజీ,పీజీ కోర్సులకు సంబంధించి పరీక్షల షెడ్యూల్ ను ఎట్టకేలకు వర్సిటీ అధికారులు విడుదల చేశారు.ఫిబ్రవరి 3వ తేదీ నుంచి వర్సిటీ డీడీఈ పరిధిలోని అన్ని కేంద్రాలలో నిర్వహించనున్నట్లు అధికారులు శనివారం టైంటేబుల్ ను విద్యార్థులకు,పరీక్షా కేంద్రాలకు పంపారు.డిగ్రీ బీఏ,బీకాం,బీఎస్సీ, బీఎల్ఎసీ కోర్సులకు సంబంధించి ప్రథమ, ద్వితీయ,తృతీయ ఏడాది పరీక్షలతో పాటు పీజీ ఎంఏ,ఎంకామ్,ఎమ్మెస్సీ, ఎస్ఈబ్ల్యూ, ఎమ్ఎల్ఎసీ, ఎంబీఏ ప్రథమ,చివరి ఏడాది పరీక్షలను ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 9వ తేదీవరకు నిర్వహించనున్నారు. సోమవారం నుంచి అభ్యర్థులకు సంబంధిత స్టడీ సెంటర్లలో హాల్ టికెట్లను అందజేయనున్నట్లు సమాచారం.

యూజీసీ ముసాయిదాపై వర్క్ షాప్

తిరుపతి విద్య, జనవరి 18 ప్రభాత వార్త: ఇటీవల వర్సిటీల అభివృద్ధిలో భాగంగా యూజీసీ విడుదల చేసిన 2025 రెగ్యులేషన్ ముసాయిదాపై పద్మావతి మహిళా వర్సిటీ సావేరీ సెమినార్ హాల్లో శనివారం ఫ్యాకల్టీ వర్క్ షాప్ ను నిర్వహించారు.ఇంటర్నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించన ఈ వర్క్ షాప్ లో వీసీ ప్రొఫెసర్ ఉమ పాల్గొని ప్రసంగించారు.ఉన్నత విద్య అభివృద్ధే లక్ష్యంగా యూజీసీ విడుదల చేసిన 2025 ముసాయిదా ఆహ్వానించదగని తెలిపారు.ప్రపంచ ప్రమాణా లకు దీటుగా వర్సిటీలో నాణ్యమైన విద్య,నూతన పరిశోధనలు,నిపుణులైన అధ్యాపకులను ప్రొత్స హించడం నూతన ముసాయిదాలో పొందుపరచడం జరిగిందన్నారు.జాతీయ విద్యా విధానానికి దోహద పడేలా ముసాయిదా ఉందని అభిప్రాయపడ్డారు.ఈ వర్క్ షాప్ లో రిజిస్ట్రార్ రజిని,ఐఐఏసీ డైరెక్టర్ ప్రొఫె సర్ టి త్రిపుర సుందరి,విజ్ఞాన, సామాజిక శాస్త్రాలకు చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పథకాన్ని తుంగలో తొక్కుతున్న కమిషనర్

పుత్తూరురూరల్, జనవరి 18 ప్రభాతవార్త: స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ పథకాన్ని తుంగలో తొక్కుతున్న పుత్తూరు కమిషనర్ తుంగలో తొక్కుతున్నారని సీపీఎం పార్టీ కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్రత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశాన్ని తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇస్తే ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారని అలాంటి కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఎం కార్యదర్శి డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని 13వ వార్డు నందిమంగళంలో పండుగ పూట కూడా మురికి కాలువలు శుభ్రం చేయకుండా, కాలువ పక్క నే పిచ్చి మొక్కలు ఉండడం వల్ల రాత్రిపూట పాములు బెడద ఎక్కువగా ఉందని తెలిపారు. పుత్తూరు కమిషనర్ పేపరు ప్రకటనలకు తప్ప వార్డుల్లో శుభ్రం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కమిషనర్‌స్పందించిఅన్నివార్డులు పరచాలని ముఖ్యమంత్రి ఆదేశాలు అమలు చేయాలని డిమ్మాండ్ చేశారు.

ఆరోగ్య సురక్ష కోసం ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించండి : జడ్పీటీసీ

నారాయణవనం, జనవరి 18 ప్రభాతవార్త మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం ఉదయం 9నుంచి4 గంటలకు స్వచ్ఛభారత్-ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్యంగా వుండాలంటే తప్పక పరిశుభ్రతను పాటించాలని జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్‌కుమార్ పేర్కొన్నారు. అనంతరం నారాయణవనం ర్యాలీ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కెజి శారదమ్మ గణేషన్, ఇఓ కెపి షణ్ముగం, డాక్టర్ దర్శిత్‌రాజ్ రాగసుధ, సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

చంద్రగిరి, జనవరి 18 ప్రభాతవార్త: అప్పటి వరకు ఏకపక్షంగా ఏలుబడి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పాలనకు చరమగీతం పాడిన మహానాయకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామావు అంటూ టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు కొనియాడారు. స్థానిక టవర్ క్లాక్ వద్ద శుక్రవారం ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కొండూరు ప్రవీణ్ రాయల్, ఏజి పల్లి బాల, వీరంగారి రమేష్ రెడ్డి, గౌస్‌భాషా, రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, సక్కుర్ ధనంజయ రెడ్డి, మండలం లోకేష్ రాయల్, మంగాపురం భాస్కర్ రాయల్, మహేష్, ప్రభాకర్ నాయుడు, హరి, తదితరులు పాల్గొన్నారు.

-తొండవాడలో ఎన్టీఆర్‌కు ఘననివాళి మండల పరిధిలోని తొండవాడ పంచాయతీలో పంచాయతీ టిడిపి కమిటీ అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి అధ్యక్షతన టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించారు. గిరిధర్ రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, శేఖర్, అయ్యప్ప, సుబ్రమణ్యం, మోహన్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, మహేష్, కిరణ్, జయబాబు, తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.

శివయ్య సేవలో యుపిఎస్‌సి చైర్మెన్

శ్రీకాళహస్తి,జనవరి 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరుని సేవలో శనివారం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మెన్ కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఇఓ టి.బాపిరెడ్డి ఆదేశాలతో డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, పిఆర్ఓ రవి స్వాగతం పలికారు.ఆలయంలో స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఆలయంలోని శిల్పకళను చూసిన కమిషన్ చైర్మెన్ ప్రీతిసుధన్ ఆలయ నిర్మాణం గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంత మంచి ఆలయం తాను భారతదేశంలో మరెక్కడా చూడలేదన్నారు. నిర్వహణ,పారిశుద్ధం చక్కగా ఉందని అభినందించారు. దర్శనం తరువాత వారికి మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులు,పౌరోహితులు అర్థగిరి స్వామిచే ఆశీర్వచనాలు అందించారు. వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి అందించగా ఏర్పాట్లను టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,ఎస్ఓ నాగభూషణం యాదవ్ పర్యవేక్షించారు.

ప్రతి ఒక్కరూ స్వచ్ఛ దివాస్ విజయవంతం చేయాలి

విజయపురం, జనవరి 18 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల 3వ శనివారం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్‌ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని తహసీల్దార్ కిరణ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన విజయపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర, ఏవో రమణప్రకాష్, డీటీ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

శివయ్య సేవలో నారారోహిత్ పూజలు

శ్రీకాళహస్తి,జనవరి 18 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరుని సేవలో శనివారం ప్రముఖ సినీనటుడు నారారోహిత్ కుటుంబసభ్యులతో కలసి పాల్గొన్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో పిఆర్ఓ రవి స్వాగతం ఏర్పాటు చేసారు. వేదపండితులు,మంగళవాయిద్యాలతో స్వాగతం పలికిన వారు స్వామి అమ్మ వార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనానంతరం వారికి ఆలయ మర్యాదలతో మృత్యుం జయస్వామిఆలయంవద్దస్వామిఅమ్మవార్లచిత్రపటాలతోపాటువేదపండితులతో ఆశీర్వచనాలు అందించారు.

కర్నాటక జడ్జి పూజలు

శ్రీకాళహస్తి,జనవరి 18 ప్రభాతవార్త శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని శనివారం కర్నాటక హైకోర్టు జడ్జి ఎం.జి ఉమ దర్శించుకు న్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో పిఆర్ఓ రవి వేదపండితులచే స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలు అందించారు.

ఎంపిడిఓ కార్యాలయంలో పరిశుభ్రత

శ్రీకాళహస్తిరూరల్,జనవరి 18 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిడిఓ రఫీఖాన్ సారధ్యంలో సిబ్బంది స్వచ్ఛ శ్రీకాళహస్తి కార్యక్రమా లను నిర్వహించారు.శ్రీకాళహస్తి పట్టణం లోని పానగల్‌లో వెలసిన మండల పరిషత్ కార్యాలయ అవరణలో గత కొంత కాలంగా చెత్తాచెదారాలు నిండాయి. దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయి. దాంతో ప్రభుత్వ పిలుపు మేరకు సిబ్బంది చీపురుపట్టి చెత్తాచెదారాలను గంపల్లో తీసి శుభ్రం చేసారు.ఈ సముదాయంలో వ్యవసాయ,విద్యా, అంగన్‌వాడి, సంక్షేమ శాఖ కార్యాలయాలున్నాయి.

వాడ వాడల్లో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి

శ్రీకాళహస్తిరూరల్,జనవరి 18 ప్రభాతవార్త శ్రీకాళహస్తి మండలంలోని వాడ వాడల్లో నిరుపేదల హృదయాల్లో శాశ్వత స్థానం సాధించిన మనుషుల్లో దేవుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను తెలుగుదేశం కార్యకర్తలు శనివారం నిర్వహించారు.మండలంలోని తొండమాన్‌పురంలో మండల పార్టీ అధ్యక్షుడు కామేష్‌యాదవ్ సారధ్యంలో వర్ధంతి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూజలు జరిపి నివాళులర్పించారు. ఎన్ టిఆర్ అమర్‌రహే అంటూ నినాదాలు చేసారు.యూనిట్ ఇన్‌చార్జి వెంకటరెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు సోఇండి ఈశ్వరర్‌రెడ్డి,మునిశంకర్‌రెడ్డి, మునిరెడ్డి,సుబ్రమణ్యం రెడ్డి, శివకుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, దామో దర్‌రెడ్డి,సుధాకర్‌రెడ్డి, మోహన్, నజీర్,తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు మండలంలో . . .

ఏర్పేడు మండలంలోని గోవిందవరం గ్రామంలో తెలుగుదేశం నాయకుడు పేరం నాగరాజనాయుడు సారధ్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతిని ఏర్పాటు చేసారు.ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మునిరెడ్డి,గిరిరెడ్డి,సీతాపతాచారి, కేశవులురెడ్డి,రామకృష్ణ,భూపతి, రమేష్,పార్టీ మద్దతు దారులు పాల్గొన్నారు. కాగా ఏర్పేడుమండల కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి గురువారెడ్డి అధ్యక్షతన ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు పొన్నారావు,ప్రదాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి,సుబ్రమణ్యం,జయచంద్రారెడ్డి,నరసింహులు, నిరంజన్,గోపాల్‌రెడ్డి రవి రెడ్డి, షేక్‌బీ తదితరులు పాల్గొన్నారు.

ఏపిఎస్పీడిసిఎల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివాస్

తిరుపతిరూరల్, జనవరి18 ప్రభాతవార్త:

ఏపిఎస్పీడిసిఎల్ టౌన్ డివిజన్ కార్యాలయలంలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ఈఈ కోటి చంద్రశేఖర్‌రావు, రూరల్ ఈఈ వాసురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టించదని తెలిపారు. విద్యుత్ అధికారులు పారిశుధ్య పనిముట్లతో పారిశుధ్య పనులు చేపట్టారు. మన ఇల్లు, మన ఆఫీసు, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత

తిరుపతిరూరల్, జనవరి 18 ప్రభాతవార్త:

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తిరుపతిరూరల్ ఎంపిడిఓ కడగంటి రామచంద్ర అన్నారు. శనివారం తిరుపతిరూరల్ మల్లగుంట గ్రామ పంచాయతీలో 'స్వర్ణాంధ్ర-స్వఛ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం రోజున 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యధర్శి బాలసుబ్రమణ్యంరెడ్డి, టిడిపి సీనియర్ నేత పార్లపల్లి మునికృష్ణారెడ్డి, టిడిపి నాయకులు మెండు చలపతి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆర్ఎంకు స్టార్ కృష్ణ ఘన సన్మానం

తిరుపతి, జనవరి 18 ప్రభాతవార్త :

తిరుపతి జిల్లా నూతన ఆర్ఎంగా నరసింహులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరిం చుకుని శనివారం ఏపీపీటీడీ బహుజన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అంబేద్కర్ స్టార్ కృష్ణ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. దళిత బహుజన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తానని హామి ఇచ్చినట్లు స్టార్ కృష్ణ తెలియజేశారు.

సత్యవేడులో ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి



సత్యవేడు, జనవరి 18 ప్రభాతవార్త: తెలుగువారి ఆత్మగౌరవం కోసమే దివంగత నేత ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించినట్టు సత్యవేడు నియోజకవర్గ అబ్జర్వర్ చంద్రశేఖర్ నాయుడు గుర్తు చేశారు. మండలంలో ఎన్‌టీఆర్ వర్ధంతి వేడుకలను శనివారం పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సత్యవేడు పట్టణం గాంధీ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సమన్వయకర్త శ్రీపతిబాబు, టీడీపీ నాయకులు సుందరరామిరెడ్డి, లోకయ్యరెడ్డి, బాలసుందరం రెడ్డి, మురళి(చికెన్ చిన్న), రాధాకృష్ణయ్య, శశిమోహన్ నాయుడు, దిలీప్,జగన్నాథరెడ్డి,జడేరి బాబు, షణ్ముగం,సురేంద్రరెడ్డి,సుబ్రహ్మణ్యంరాజు, హేమ భూషణం, శివానందం,మోహన్, అరుల్ నాథన్, ధనశేఖర్,మునినాదం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తించండి - డాక్టర్

సత్యవేడు, జనవరి 18 ప్రభాతవార్త: ఇంటింటా సర్వేలో కుష్టువ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించాలని సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యాధికారి గుణశేఖర్ కోరారు. శనివారం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధి సర్వే నిర్వహణపై ఆరోగ్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ జనవరి 20 నుంచి ప్రారంభం కానున్న కుష్టువ్యాధి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని, సంబంధిత ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి కుష్టువ్యాధిపై ఆరా తీసి గుర్తించాల్సి ఉందన్నారు. అనంతరం కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంపై వైద్యులు,ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రహ్మణ్యం,నాగజ్యోతి,హెల్త్ అసిస్టెంట్ షణ్ముగం, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ ఎప్పటికీ సార్వభౌముడే

రేణిగుంట, జనవరి 18 ప్రభాతవార్త: రేణిగుంటలో ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని పురస్కరిం చుకుని టీడీపీ మండల పట్టణ నేతలు పెద్ద ఎత్తున శనివారం అన్న సంతర్పణ చేశారు. ముందుగా ఎన్‌టీ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడ మునిచంద్రారెడ్డి, రేణిగుంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు చినానరెడ్డి,టీడీపీ సీనియర్‌నాయకులు డి.పుష్పనాథం, మునస్వామి నాయుడు, మునీర్‌జీకే, మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ,శ్రీగంగమ్మగుడి చైర్మన్ సోలా మల్లికార్జున్‌రెడ్డి, టీడీపీ సీనియర్‌నేతలు దేవళ్ళ రమణ,కొరియర్ రవి, నవాబు, శ్రీ ఎల్లమ్మగుడి ధర్మకర్త ఏళుమలైరెడ్డి, మురళి, కన్నన్‌రెడ్డి, తూకివాకం మాజీ సర్పంచ్ భాస్కర్ యాదవ్,అంబియాదవ్‌తదితరులు పాల్గన్నారు. వెదల్లచె రువులో టీడీపీ నేత అడ్వకేట్ ఉదయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.

తిరుపతి డివిజన్

నందమూరి తారక రామారావుకి ఘన నివాళి

పాకాల, జనవరి 18, ప్రభాతవార్త పాకాల మండలం శనివారం స్థానిక ఆర్ టీ సి బస్టాండ్ కూడలిలో నంద మూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎం ఎల్ ఏ పులివర్తి నాని ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యం కోసమే ఆనందగిరికి విశాలమైన రోడ్లు

పాకాల, జనవరి 18, ప్రభాతవార్త పాకాల మండలం ఊట్లవారిపల్లి గ్రామం ఆనందగిరి కొండ పై కొలువుదీరిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆల యాన్ని శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని సందర్శిం చారు. అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు గుత్తేదారు లతో కలిసి ఆలయం వద్ద నూతన రోడ్డు పనులను ఎమ్మె ల్యే పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఊట్ల వారిపల్లి సమీపంలోని ఆనందగిరిలో కొలువుదీరిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆల య వద్దకు ఆడికృత్తిక పండుగ సమయం లో వచ్చే భక్తుల కోసం నూతన రోడ్డు పనులు పరిశీలించడం జరిగిందన్నారు. సుబ్రణ్యేశ్వర స్వామి ఆలయం నుండి మెయిన్ రోడ్ వరకు సుమారు 600 మీటర్ల రోడ్డును 1 కోటి రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో అధికారులు, ఈఓ, ఆలయ కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు ఎన్.టి.రామరావు

తిరుపతిరూరల్, జనవరి18 ప్రభాతవార్త: తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహో న్నతి వ్యక్తి నందమూరి తారక రామారావు అని టిడిపి సీనియర్ నేత వెంకటముని (ముని) అన్నారు. ఎన్.టి.ఆర్.29వ వర్ధంతిని పురస్కరించుకుని శనివా రం అవిలాల గ్రామ పంచాయతీలో ఎన్.టి.ఆర్. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో అత్తికాయల వెంకటముని మాట్లాడుతూ అటు చలన చిత్ర రంగంలోను...ఇటు రాజకీయ రంగంలోను చెరగని ముద్ర వేసారని కొనియాడారు. కార్యక్రమంలో పయ్యావుల శ్రీధర్, భాస్కర్ రాయల్, మురళి, సుబ్రమణ్యం, శివప్రసాద్, హరిప్రసాద్, కలికమ్మ, జమున, గౌరమ్మ, తేజ, జనసేన రంజిత్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్ర

గూడూరు డివిజన్

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

దొరవారిసత్రం జనవరి 18 ప్రభాత వార్త.

దొరవారిసత్రం మండల టిడిపి కార్యాలయంలో శనివారం ఉదయం మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలసి దివంగత నేత రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసు నాయుడు,ప్రదాన కార్యదర్శి పల్లంపర్తి మనోహర్ రెడ్డి,రాయపాటి రాజేంద్ర ప్రసాద్,మారంరెడ్డి గోపాల్ రెడ్డి,ఇట్టిగుంట రత్నయ్య,మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బాలాయపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛంద దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీపురు పట్టి ఆస్పత్రి ఆవరణను శుభ్రపరచారు. ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని అందరూ తప్పకుండా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డీజే వినీల్ కుమార్, డాక్టర్ ప్రమీల, మాజీ ఏం సెర్చ్ చైర్మన్ సీసీ నాయుడు, నాయకులు సివికే నాయుడు, కోటేశ్వరరావుగౌడ్, శ్రీహరి, వెంకటాద్రి,శేఖర్, వెంకట కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

హోరాహోరీగా సాగుతున్న వాలీబాల్ పోటీలు

వెంకటగిరి, జనవరి 18, ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిఎన్ఆర్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర వాలీబాల్ పోటీలు రెండో రోజు హోరాహోరీగా సాగుతున్నాయి. చెన్నై తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాల వారు పోటీల్లో పాల్గొన్నారు. ఉత్కంఠ భరితంగా సాగుతున్న పోటీలను స్థానిక ప్రేక్షకులు తిలకిస్తున్నారు. రెండో రోజు పోటీలను జిఎన్ఆర్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ నాగేశ్వరరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కేకే ప్రసాద్ నాయుడు ప్రారంభించారు. పోటీల్లో విజేతలైన వారికి బహుమతులను అందజేస్తారు.

ప్రతి ఒక్కరు స్వచ్ఛంధ్ర దివాస్‌ను పాటించాలి

వెంకటగిరి, జనవరి 18, ప్రభాతవార్త

ప్రతి నెల మూడో శనివారం ప్రభుత్వం ఆదేశం మేరకు స్వచ్ఛంధ్ర దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తాను ఎంపీడీవో కె వి కోటేశ్వరరావు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర దివాస్ ప్రారంభోత్సవం సందర్భంగా వెంకటగిరి పట్టణ పురవీధుల్లో అధికారులు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎంఈఓలు తోట వెంకటేశ్వర్లు బాబయ్య, ఉపాధ్యాయ పథకం ఏపీ ఓ దీప, పశువైద్య శాఖ అధికారి కిషోర్, వైద్యాధికారి జెనీత్ తదితరులు పాల్గొన్నారు.

సినీ, రాజకీయ రంగాలకు వన్నెతెచ్చిన ఎన్టీఆర్

టిడిపి రాష్ట్ర కార్యదర్శి జి నాగేశ్వరరావు

వెంకటగిరి, జనవరి 18, ప్రభాతవార్త

మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కే దక్కిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావు తెలిపారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా వెంకటగిరి పట్టణం ఎన్టీఆర్ కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు. పేదలకు అన్నదానం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, రూరల్ మండలం పార్టీ అధ్యక్షుడు చంద్రమోళి రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కె వి కె ప్రసాద్ నాయుడు, నాయకులు సత్యనారాయణ, చెంగారావు, వెంకటాచలం జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి

బాలాయపల్లి, జనవరి 18, ప్రభాతవార్త

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివని మండల టిడిపి అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు తెలిపారు. దివంగత ఎన్టీ రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ సీసీ నాయుడు, నాయకులు సి వి కె నాయుడు, కోటేశ్వర్ గౌడ్, శ్రీహరి, వెంకటాద్రి, శేఖర్, వెంకటకృష్ణారెడ్డి, కొర్రపాటి రామచంద్ర నాయుడు, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేటలో స్వచ్ఛ అంధ్ర-స్వచ్ఛ దివస్ ...

నాయుడుపేట, జనవరి 18 ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో బాగంగా నాయుడుపేట మున్సిపాల్టి కమిషనర్ పజులుల్లా ఆధ్వర్యంలో శనివారం మున్సిపాల్టి సిబ్బంది పట్టణంలోని పలుప్రాంతాల్లో మురికినీరు శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు.అనంతరం తేజహాలు సెంటరులో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా మున్సిపాల్టి కమిషనర్ పజులుల్లా మాట్లడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో ప్రతిఒక్కరు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉధ్యమంగా ముందుకు తీసుకువెళ్ళి పలువురికి ఆధర్శంగా నిలిచేలా కృషి చేయాలని ఆయన తెలియజేశారు.

ఎన్టీఆర్ సేవలు వెలకట్టలేనివి

గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నట సామ్రాట్ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు సేవలు రాష్ట్రానికి ఎనలేనివని చిల్లకూరు టిడిపి పార్టీ నాయకులు అన్నారు. శనివారం తిక్కవరం గ్రామంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పూడిపత్తి ప్రవీణ్ కుమార్ రెడ్డి పచ్చ వెంకటేశ్వర్ నాయుడు, మేకల కుమార్, సతీష్ యాదవ్, దొడ్ల నాగరాజు, మేఘనూరు వెంకట కృష్ణయ్య, అన్నం మునిశేఖర్, చెరుకూరు పద్మజ, ఎలసరి కోటయ్య, జోగి చిరంజీవి, వెంకట కృష్ణారెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి

గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త

ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు లో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గం టీడీపీ కార్యాలయం నందు టీడీపీ వ్యవస్థాపాక అధ్యక్షులు, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు టౌన్, రూరల్ టీడీపీ అధ్యక్షులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ కార్యాలయం సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 500 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణి చేశారు. టీడీపీ పార్టీ రాష్ట్ర నాయకులు శీలం కిరణ్ కుమార్, గుండాల లీలావతి, జిల్లా నాయకులు చెంచురామయ్య, పట్టణ, రూరల్ టీడీపీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు రాజు, మాజీ కౌన్సిలర్ ముమ్మడి వెంకటేశ్వర్లు యాదవ్, కస్తూరయ్య టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోటాపోటీగా ఎన్టీఆర్ వర్ధంతి

సూళ్లూరుపేట, జనవరి 18 ప్రభాతవార్త

సూళ్లూరుపేట పట్టణంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం పోటాపోటీగా నిర్వహించారు. తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అలాగే ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైల్వే గేటు వద్ద ఉన్న పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, ఎన్టీఆర్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, వెంకీ, పర్వతరెడ్డి చంద్రారెడ్డి, బుద్ధి విజయలక్ష్మి, గండవరం రమేష్‌రెడ్డి, ఎస్ఎన్ మునిరాజా, పి.మాధవనాయుడు, వాకిచర్ల రమేష్, చిట్టేటి పెరుమాళ్లు, శివాజీ,బండారు ఆంజనేయులు పాల్గొన్నారు.

వాకాడులో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

వాకాడు, జనవరి 18, ప్రభాతవార్త

దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం వాకాడు అశోక పిల్లర్ సెంటర్ సమీపంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు సందర్భంగా మండల టిడిపి కమిటీ కన్వీన మధు రెడ్డి జండాను ఆవిష్కరించారు, నందమూరి చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టె పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, విజయశేఖర్ రెడ్డి, నియోజకవర్గ టిడిపి రైతు కార్యదర్శి తిరుమూరు శ్రీనివాస్ రెడ్డి, నంద గోపాల్ రెడ్డి, కోట శ్రీనివాసులు, అన్నమేటి చంద్రయ్య, వేణు నాయుడు, మోహన్ నాయుడు, నెల్లూరు సుధాకర్ రెడ్డి, కుంచం దయాకర్, వెంకటేష్,గోపి నాయుడు, పేట శ్రీహరి, ఎంఏటి పోలయ్య, తీపల పూడి రమణయ్య, బిజెపి నాయకుడు కృష్ణయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నిరసన కార్యక్రమం

గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త

గూడూరు పట్టణంలోని స్థానిక టాప్ క్లాస్ సెంటర్‌లో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గొల్లపల్లి సీసీంద్రీ మాదిగ మాట్లాడుతూ మాదిగ ఓట్లతో మూడుసార్లు ఎంపీగా ఒకసారి కేంద్రమంత్రిగా చేసినటువంటి మాజీ ఎంపీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా ఉందని గత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని అలాగే ఉష మెహరాన్ కమిషన్ కూడా కాంగ్రెస్ గవర్నమెంట్‌లోనే వేయడం జరిగిందని అలాగే కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు అనుకూలంగా తెలంగాణలో మాట్లాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ శేషు మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తోల నారాయణ, భాస్కర్ మంద వెంకటేశ్వర్లు, పల్లిపాటి మస్తానయ్య మాదిగ, కనుపూర్ శివయ్య మాదిగ, మంద మల్లికార్జున మాదిగ, ఉద్యోగస్తుల, నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలి

వెంకటగిరి, జనవరి 18, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిన కాపాడాలి జూనియర్ సివిల్ జడ్జి ఓ అనూష తెలిపారు. వెంకటగిరి కోర్ట్ ఆవరణలో జడ్జ్ మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటి పర్యవరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

జీవితకాలం టిడిపి సభ్యత్వ నమోదు చేసుకున్న రాజేశ్వరరావు

వెంకటగిరి, జనవరి 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జీవిత సభ్యత్వాన్ని మాజీ ఏఎంసీ చైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు స్వీకరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కె వి కె ప్రసాద్ నాయుడు నేతృత్వంలో లక్ష రూపాయలు చెల్లించి జీవితకాల సభ్యత నమోదును తీసుకున్నారు. ఎమ్మెల్యే రామకృష్ణ సూచన మేరకు జీవితకాల సభ్యత్వ నమోదు తీసుకున్నట్లు రాజేశ్వరరావు తెలిపారు.

పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా పాస్టర్ బక్కా రత్నశేఖర్

గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త

గూడూరు టౌన్, రూరల్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మీటింగు గూడూరు పట్టణం ఇందిరమ్మ కాలనీలో పాస్టర్ డానియల్ రాజు జీవముగల దేవుని ఆలయంలో నిర్వహించారు. నూతన కార్యవర్గమును ఏర్పాటు చేసారు. అసోసియేషన్‌లోని సభ్యులందరూ కలసి ఏకగ్రీవంగా గూడూరు టౌన్, రూరల్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా పొఫెసర్ బక్కారత్న శేఖర్‌ని, గౌరవాధ్యక్షులుగా పాస్టర్ వేల్పుల ప్రభుదాసుని ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఇస్సాకు, సెక్రెటరీగా డేవిడ్, ట్రెజరర్‌గా యోహాను, జాయింట్ సెక్రెటరీగా ఎం. రమేష్‌గా, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా పి. దానియేలు రాజు, దొర రాజు, జయ రాజు, డి.విజయ్ కుమార్, బి. లూకాని ఎన్నుకున్నారు.

చీపురు పట్టి రోడ్లు శుభ్రం చేసిన ఎమ్మెల్యే

గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అనే కార్యక్రమంలో భాగంగా గూడూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పాత బస్టాండ్ వద్ద రోడ్లపై ఉన్న చెత్తను శుభ్రం చేసారు. గూడూరు పాత బస్టాండ్ ఆవరణలో ఉన్న దుకాణాల ముందు ఉన్న చెత్తను శానిటేషన్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులతో కలిసి శుభ్రం చేసారు. గూడూరు పట్టణ ప్రజలు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేయించారు.

ప్రగతి సేవా సంస్థకు ఎమ్మెల్యే అభినందనలు

గూడూరు, జనవరి 18, ప్రభాతవార్త

పట్టణ వాసులకు గ్రామీణ క్రీడల విశిష్టతను తెలియజేసిన ప్రగతి సేవా సంస్థకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అభినందించారు. శనివారం గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గూడూరులోని అల్లూరి ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు సంక్రాంతి సంబరాలులో భాగంగా భారతీయ సంప్రదాయ క్రీడలైన గ్రామీణ క్రీడలను మరిచిపోతున్న ఈ రోజుల్లో పట్టణ వాసులకు గ్రామీణ క్రీడల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో గ్రామీణ క్రీడలైన కోడింబిళ్ళ, బొంగరాల ఆట, గోలిలాట,లక్కీ కార్నర్, తదితర క్రీడలను నిర్వహించారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హాజరై క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ యమహా సుబ్రహ్మణ్యం, పితాటిలుగా వ్యవహరించిన రమేష్, చైతన్య, ప్రగతి కుటుంబ సభ్యులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, మెడనూరు సురేష్ రెడ్డి, పురందర రాజు ప్రభాకర్ రిటైర్డ్ ఎస్సై పూర్ణచంద్ర పోతిరెడ్డి పెంచలయ్య, కె ఆర్ ఎం, లలితా బ్రాండ్ వెంకటేశ్వర్లు నారాయణ, సంచి ముని ప్రసాద్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కోటలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

కోట, జనవరి 18 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం కోట మండలంలో ఘనంగా జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లపురెడ్డి జగన్మోహన్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, పలగాటి భాస్కర్‌రెడ్డి, నెల్లూరు మోహన్‌రెడ్డి, మర్రిపోలయ్య, తూపిలి రాధాకృష్ణారెడ్డి, టీడీపీ ఉపాధ్యక్షులు మర్రి అనిల్, ఎంపిటిసి సభ్యులు దారా సురేష్, నౌషాద్, నాయబ్, బాబు వాకా భాస్కర్‌రెడ్డి, శ్రీహరి, సిద్ధపరెడ్డి పోలమ్మ, సుహాసిని, మురళీ, అనూక్, మీజూరు మధుబాబు, కోటి, శశి, నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ

కోట, జనవరి 18 ప్రభాతవార్త

కోట మండలంలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంతో తహశీల్దార్ కె.జయజయరావు, ఎంపిడిఓ వేణు, డిప్యూటీ తహశీల్దార్, ఎస్ఐ, కోట సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తంబిరెడ్డి బలరామిరెడ్డికి నివాళి అర్పించిన పలువురు నేతలు

నాయుడుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని బిరదవాడ గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు తంబిరెడ్డి బలరామిరెడ్డికి పలువురు నేతలు నివాళి అర్పించారు. తంబిరెడ్డి బలరామిరెడ్డి శుక్రవారం రాత్రి 11 గంటలకు కన్నుమూశారు. సమాచారం తెలుసుకున్న టీటీడీ బోర్డు మాజీ ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, ఎఎంసి మాజీ ఛైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, ఎఎంసి మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తంబిరెడ్డి బాలకృష్ణారెడ్డి, తంబిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, పలువురు నాయకులు తంబిరెడ్డి తంబిరెడ్డి బలరామిరెడ్డి ఆయన పార్థివ దేహానికి నివాళి అర్పించారు.

నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేట మండలం బిరదవాడ గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత తంబిరెడ్డి బలరామిరెడ్డి అనారోగ్యం మృతిచెందారు. సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శనివారం నాయుడుపేట పట్టణంలోని పాత రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలోని ఆ నివాసం వద్దకు చేరుకున్నారు. వైసీపీ నాయకులతో కలిసి బలరామిరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, పట్టణ వైసీపీ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, పలువురు నాయకులు ఉన్నారు.

తడలో ఎన్టీఆర్ వర్ధంతి

తడ, జనవరి 18 ప్రభాతవార్త

దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం తడలో ఆయన చిత్రపటానికి పూజలు చేసి నివాళి అర్పించారు. తెలుగుదేశం పార్టీలో ఒక వర్గం నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటే, మరో వర్గం నేతలు ఫ్లెమింగో ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ రెండు కార్యక్రమాల్లో ఇక్కడ పార్టీ వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి.

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పై ర్యాలీ

వాకాడు, జనవరి 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంపై ఎంపీడీవో అన్నపూర్ణ రావు ఆధ్వర్యంలో అశోక పిల్లర్ సెంటర్ కూడలిలో ర్యాలీ చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయం నుండి అశోక్ పిల్లర్ సెంటర్ సమీపము వరకు ర్యాలీ చేపడుతూ పలు దుకాణాదారుల వద్ద ఎంపీడీవో రోడ్డు పరిసరాల భాగంలో దుకాణదారులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అదే విధంగా వచ్చిన చెత్తని వీధిలో పడి వేయరాదని ప్రతి దుకాణదారుడు చెత్తబుట్టలను ఉపయోగించాలని సూచించారు. చెత్త చెదారం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. మండల్ పరిషత్ కార్యాలయం ఆవరణంలోని ఎంపీడీవో అన్నపూర్ణారావు, డిప్యూటీ తాసిల్దారు సందీప్ కుమార్ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంపై మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ శ్రీనివాసరావు, ఈవో పీఆర్డి ఉమామహేశ్వర రావు, సర్పంచ్ బండి వెంకట రత్నమ్మ, వివిధ శాఖల సిబ్బంది ప్రజాప్రతినిదిలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని యారాగటి పల్లి పంచాయతీ పరిధిలోని బుర్ల వారి పాలెం లో గ్రామంలో అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో, నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని ఎంబేటీ పోలయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంను నిర్వహించారు.

ఫ్లెమింగో ఫెస్టివల్‌లో భాగంగా శ్రీసిటీలో ప్రత్యేక సదస్సులు : శ్రీసిటీ ఎండీ

శ్రీసిటీ, జనవరి 18, ప్రభాతవార్త

ఫ్లెమింగో ఫెస్టివల్‌లో భాగంగా శ్రీసిటీలో ప్రత్యేక సదస్సులు నిర్వహించిన్నట్లు శ్రీసిటి ఎండి పేర్కొన్నారు. శనివారం ఫ్లెమింగో ఫెస్టివల్‌లో ఎంపిక చేసిన ఐదు కీలక వేదికలలో ఒకటైన శ్రీసిటీ, జీవవైవిధ్యానికి కార్పొరేట్ సహకారం, సుస్థిరత, ఎకోటూరిజం అంశాలలో వినూత్న ఆలోచనలు రేకిత్తించే సదస్సులకు వేదికగా నిలిచింది. అలాగే సూళ్లూరుపేటలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శ్రీసిటీ ప్రగతిని ప్రతిబింబిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్ ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో జరిగిన కార్పొరేట్ సామాజిక భాద్యత సదస్సులో కార్పొరేట్ చొరవ ద్వారా పర్యావరణ నిర్వహణ, సామాజిక స్పృహ అనే అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సి.సెల్వం, బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ డా. సత్య సెల్వం, శ్రీసిటీ చైర్మన్ సి.శ్రీనిరాజు, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, వివిధ పరిశ్రమల ఉన్నతాధికారులు పాల్గొని సమిష్టిగా వివిధ కీలక అంశాలపై మాట్లాడుతూ ఫ్లెమింగో ఫెస్టివల్‌లో శ్రీసిటీ పాల్గొనడం సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ పట్ల దాని నిబద్ధతకు నిదర్శనం అంటూ కలెక్టర్ వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. పులికాట్ సరస్సు, నేలపట్టుకు సంబందించిన ప్రాముఖ్యతను, జీవవైవిధ్యాన్ని వివరించారు. జీవవైవిధ్యాన్ని రక్షించడానికి, ప్రకృతితో సమతుల్య సంబంధాన్ని పెంపొందించడానికి పరిశ్రమలు, స్థానికుల సహకారం యొక్క ఆవశ్యకతను హైలైట్ చేశారు. శ్రీసిటీ యాజమాన్యాన్ని అభినందించిన సెల్వం, తిరుపతి సర్కిల్ జీవవైవిధ్యాన్ని వివరించారు. పులికాట్ సరస్సు, వలస పక్షుల నివాసాలను రక్షించడానికి కార్పొరేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తూ తీవిబీళీ డైరెక్టర్ డాక్టర్